

జూనియర్ ఒకేషనల్ కళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తదితరులు

## 'కేఎం పాండు కళాశాల' భవనం పరిశీలన..

**కుత్బుల్లాపూర్, జూన్ 19 :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన తండ్రి జ్ఞాపకార్థం పేరు మీద రూ.1 కోటి విరాళంతో నిర్మించిన కేఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల భవనం ప్రారంభానికి సిద్ధమైంది. ఈ క్రమంలో సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కళాశాల భవన సముదాయాన్ని సందర్శించి పరిశీలించి, విద్యార్థులకు పూర్తి వసతులను కల్పించడంతో పాటు కళాశాల సముదాయాన్ని అందంగా తీర్చిదిద్ది, పూలమొక్కలు, ఇతర మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు సంపతిమాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్‌రాజ్, పార్టీ యూత్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, రవీందర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రాలు అందజేశారు.

## వ్యాపార రంగాల్లో మహిళా సాధికారతే లక్ష్యం ..



ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి, మర్రి మమతారాజశేఖర్‌రెడ్డి

దుండిగల్, జూన్ 19 : వ్యాపార రంగాల్లో మహిళలు సాధికారత సాధించడమే లక్ష్యంగా మర్రి లక్ష్మారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్ఆర్ఐటీ )కళాశాలలో ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నామని కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి అన్నారు. కళాశాల సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ క్యాంపస్‌లో మూడు వారాల పాటు జరిగే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను సోమవారం వారు ప్రారంభించారు. మూడు వారాల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి మర్రి మమతారాజశేఖర్‌రెడ్డి, అభిహారా సోషల్ ఎంటర్‌ప్రైజ్ సీఈఓ సుధారాణి ముళ్లపూడి, కళాశాల డైరెక్టర్ అనుశ్రేయారెడ్డి, డీన్ డా.రాధికదేవి, సీఐఈ కో-ఆర్డినేటర్ బలరాం, భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం..

దుండిగల్, జూన్ 19 : ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బహదూర్‌పల్లిలో రూ.47 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు వైస్‌చైర్మన్ తుడుం పద్మారావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించ డంతో పాటు వార్డుల అభ్యున్నతికి నిరంతరం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, భరత్‌కుమార్, సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేశ్, శివనూరి మల్లేశ్, సగ్గిడి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మైసిగారి శ్రీకాంత్, వార్డు అధ్యక్షుడు శ్యామ్, బైండ్ల శ్రీను, తుడుం ఈశ్వర్, లింగాల వెంకటేశ్, రాజేశ్, రఘు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రంగు రాజమ్మ సేవాసమితి నూతన కార్యవర్గం..

కుత్బుల్లాపూర్, జూన్ 19 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగు రాజమ్మ సేవా సమితి నూతన కార్యవర్గ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగు వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా శ్రీకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్, జాయింట్ సెక్రటరీగా రంగు భార్గవి, కోశాధికారిగా కవిత, కార్యవర్గ సభ్యులుగా రాజేశ్వరి, భార్గవి, షణ్ముఖశ్రీలను ఎన్నుకున్నారు. 2009 నుంచి ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్న సేవాసమితి ఆధ్వర్యం లో రాబోయే రోజుల్లో ప్రజావసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను అందిం చేందుకు ముందుంటామని ప్రకటించారు.



గాజులరామారం అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన హరితహారంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కూకట్‌పల్లి జోనల్ అధికారి మమత, డీసీలు ప్రశాంతి, మంగతాయారు


పేట్ బషీరాబాద్ పీఎస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న మేడ్చల్ జోన్ డీసీపీ సందీప్‌గోనే, ఏసీపీ రామలింగరాజు, సీఐ ప్రశాంత్


రంగారెడ్డినగర్ డివిజన్, పట్వారీ ఎన్‌క్లేవ్‌లో మొక్క నాటుతున్న కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్

# ఆకుపచ్చని హారం..

- **ఉత్సాహంగా హరితోత్సవం..**
- **మొక్కలు నాటిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు**

కుత్బుల్లాపూర్ జోన్ బృందం, జూన్ 19 :

గత ప్రభుత్వాల హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏడారిమయంగా మారిందని, సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రం వృక్షసంపదతో విరసిల్లుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు మొక్కలు నాటారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో డంపింగ్‌యార్డును తొలగించి అదే ప్రాంతంలో నర్సరీని ప్రారంభించి.. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత, గాజులరామారం-కుత్బుల్లాపూర్ సర్కిళ్ల ఉప కమిషనర్లు ప్రశాంతి, మంగతాయారుతో పాటు ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం గాజులరామారం అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన మాస ప్లాంటేషన్‌లో రెండు వేల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్‌తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు హరితహారం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి కార్యచరణ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, మున్సిపల్ శాఖ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

- బహదూర్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూరారం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల వద్ద హరితహారంలో ఎమ్మెల్యే వివేకానంద్ మొక్కలు నాటారు.
- సూరారం డివిజన్, విశ్వకర్మకాలనీలో హరితహారం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు హేమలతారెడ్డి, స్థానిక విశ్వకర్మ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయినగర్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హరితహారంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణతో పాటు స్థానిక కార్పొరేటర్ బాలాజీనాయక్, ఆయా పాఠశాలల విద్యార్థులతో కలిసి మాస్ ప్లాంటేషన్‌లో భాగంగా 500 మొక్కలు నాటారు. అనంతరం 9వ డివిజన్ భవ్యాస్ ఆనందం పక్కన నర్సరీ వద్ద మొక్కలు నాటారు.
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డు హోమ్స్ కాలనీలో కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేందర్, కాలనీ అధ్యక్షుడు రవికుమార్, సభ్యులు, పార్టీ శ్రేణులు పా ల్గొన్నారు.
- దుండిగల్ మున్సిపాలిటీలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణిక్రిష్ణ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కమిషనర్ సత్యనారాయణ,జక్కుల క్రిష్ణయాదవ్, మహేందర్‌యాదవ్, సా యియాదవ్, భరత్‌కుమార్, అమరం గోపాల్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు బుచ్చిరెడ్డి, సగ్గిడి శ్రీనివాస్, మైసిగారి శ్రీకాంత్, ఆర్ఓ శ్రీహరి, ఏఈ ప్రవీణ్ పాల్గొన్నారు.
- కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మంగతాయారు, ఈఈ క్రిష్ణ చైతన్య తో పార్టీ శ్రేణులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- కొంపల్లి మున్సిపాలిటీ పరిధి, దూలపల్లిలోని గంగస్థాన్, కొంపల్లిలో జయదర్శిని పార్కులో తెలంగాణ హరితోత్సవంలో భాగంగా చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ కె.శ్రీహరిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రత్లావత్ గంగయ్యానాయక్, మేనేజర్ కె.శ్రీనివాస్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.
- రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి పట్వారీ ఎన్‌క్లేవ్ పార్కు ఆవరణలో స్థానిక కార్పొరేటర్ బి.విజయశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ యూబీడీ అధికారి రంజిత్‌రావు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏర శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.
- సుభాష్‌నగర్ డివిజన్ పరిధి, సూరారం కాలనీ భజరంగ మైదానం వార్డు కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేశ్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, నాయకులు శివాజీ, అడప శేషు, విజయ్, తిరుపతి, మంగ, పద్మజారెడ్డి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.
- జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్‌గృహకల్పలో ఉన్న వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ జగన్ మొక్కలు నాటారు.
- చింతల్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ చింతల్ శ్మశానవాటికలో స్థానిక కార్పొరేటర్ రసీదాబేగం మొక్కలు నాటారు.
- పేట్ బషీరాబాద్‌లో మేడ్చల్ డీసీపీ సందీప్‌గోనే ఆధ్వర్యంలో పీఎస్ పరిధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసీపీ రామలింగరాజు, సీఐలు ప్రశాంత్, జేమ్స్‌బాబుతో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.
- పేట్ బషీరాబాద్‌లో మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ కార్యాలయంలో ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ రాజు,ఎస్ఐలు,కానిస్టేబుల్ మొక్కలు నాటారు.
- షాపూర్‌నగర్‌లో డీసీపీ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో బాలానగర్‌జోన్ డీసీపీ శ్రీనివాసరావు మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ గంగారాం, జీడిమెట్ల సీఐ పవన్ తదితరులు పాల్గొన్నారు.


షాపూర్‌నగర్‌లో డీసీపీ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న బాలానగర్‌జోన్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ గంగారాం, సీఐ పవన్


దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణిక్రిష్ణ, కౌన్సిలర్లు, తదితరులు


పేట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్, ఉద్యోగులు


పేట్ బషీరాబాద్‌లో మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ రాజు


కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటుతున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి